క్లుప్తంగా

పంచారామ క్షేత్రంలో ప్రత్యేక పూజలు



పంచారామ క్షేత్రంలో స్వామివారు

సామర్లకోట: స్థానిక పంచారామ క్షేత్రమైన బాలాత్రిపుర సుందరి సమేత కుమారా రామ భీమేశ్వరస్వామి ఆలయంలో గురువారం మాఘమాసం నవమిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈఓ బళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వేమూరి సోమేశ్వరశర్మ, సన్నిధిరాజు వెంకన్న, శ్రీకాకుళపు సత్యనారాయణమూర్తి, వినయ్, అళ్లకి రాజ్‌గోపాల్‌శర్మ స్వామి వారికి అభిషేకాలు, పూజలు చేశారు. అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తుల కోసం మధ్యాహ్నం అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు.

వైఎస్సార్ సీపీ పిఠాపురం మండల అధ్యక్షుడిగా రఘు



పిఠాపురం: వైఎస్సార్ సీపీ పిఠాపురం మండల పార్టీ అధ్యక్షుడిగా పిఠాపురం మండలం విరవాడకు చెందిన అడపా రఘును పార్టీ అధిష్టానం గురువారం నియమించింది. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయనను నియమించినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.

సామూహిక ఎలుకల నివారణ మందు నేడు పంపిణీ

సామర్లకోట: మండల పరిధిలోని అన్ని రైతు సేవా కేంద్రాల వద్ద శుక్రవారం సామూహిక ఎలుకల నివారణ మందు పంపిణీ చేసినట్టు మండల వ్యవసాయాధికారి ఐ.సత్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్రోమోడైలిన్ మందును నూకలతో కలిపి ప్రతి రైతుకు అందజేస్తామని ప్రతి రైతు ఈ మందును తీసుకొని పొలాలోని ఎలుకల కన్నాల వద్ద పెట్టాలని, ఆయా గ్రామాల్లో రైతులు అందరూ ఒకేసారి ఈ కార్యక్రమం చేపట్టాలని తెలిపారు.

అనారోగ్యంతో వీఆర్వో మృతి

కొత్తపల్లి: ఉప్పాడ గ్రామ సచివాలయం-1లో గ్రామ రెవన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్న పోచపల్లి రాంబాబు(47)అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు. గత కొంతకాలంగా రాంబాబు అనారోగ్యంతో బాధపడుతూ మూలపేటలో తన స్వగృహం వద్దే ఉంటున్నాడు. రాంబాబుకు భార్య, కుమారుడు ఉన్నారు. రాంబాబు మృతదేహాన్ని రెవన్యూ అధికారులు సందర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

సామర్లకోట అధికారుల ఫోన్ నంబర్లు

మున్సిపాలిటీ	
మున్సిపల్ కమిషనర్	98499 05808
మున్సిపల్ మేనేజర్	98499 07118
మున్సిపల్ డీఈ	96769 68282
మున్సిపల్ ఏఈ	98499 07122
మున్సిపల్ ఆర్వో	98499 07120
మున్సిపల్ ఆర్ఐ	90146 00920
మున్సిపల్ టీపీఓ	98499 07123
శానిటరీ ఇన్‌స్పెక్టర్	77024 48282
అకౌంట్స్ ఆఫీసర్	98499 02447
ప్రభుత్వాస్పత్రి	
సూపరింటెండెంట్	80082 88125
పశు సంవర్ధక శాఖ ఏడీ	94418 60299
తహసీల్దార్	98499 03876
ఎంఈఓ-1	85558 71069
ఎంఈఓ-2	94410 73418
ట్రాన్స్‌కో ఏడీఈ	94408 12600
ట్రాన్స్‌కో ఏఈ	94408 12634
ట్రాన్స్‌కో ఏఈ రూరల్	94408 12686

కొత్తపల్లి మండలంలో గ్రామ రెవెన్యూ అధికారుల ఫోన్ నెంబర్లు

కొత్తపల్లి:	
అమీనాబాద్-1	7386077149
అమీనాబాద్-2	7780567256
గోర్స	9849656965
ఇసుకపల్లి	9849731604
కొమరగిరి-1	9704528158
కొమరగిరి-2	9502081478
కొండెవరం-1,2	9292353211
అమరవల్లి	9603221139
కొత్తపల్లి	99517307454
కుతుకుడుమిల్లి	7382541185
మూలపేట	8520884631
నాగులపల్లి-1,2	9573988008
పొన్నాడ-1	9182201374
పొన్నాడ-2	8179709758
రమణక్కపేట	9603219368
శ్రీరాంపురం	9603219368
ఉప్పాడ-1	9959218940
ఉప్పాడ-2, 3	7901016867
ఉప్పాడ-4	9866866439
వాకతిప్ప	9533535365
యండలల్లి-1	9398426606
యండపల్లి-2	9573252965

ప్రజల కష్టాలు

- ప్రశ్నార్థకంగా తాగునీటి సరఫరా
- నాగార్జున ఫ్యాక్టరీ నిర్లక్ష్యం
- మున్సిపల్ ప్రజలకు శాపం



ఐదు తూముల వద్ద నీటి ప్రవాహం లేని బైపాస్ కాలువ



నాచు రంగుతో నిండిపోయి మీటరు మాత్రమే ఉన్న నాగార్జున ఫిల్టరు చెరువు

సామర్లకోట: పట్టణ ప్రజలకు తాగునీరు సరఫరా ఒక ప్రశ్నార్థకంగా మారింది. మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నుంచి పట్టణ ప్రజలకు బోరు నీరు సరఫరా చేశారు. గోదావరి జలాలు అందుబాటులో ఉన్నా ఎందుకు ఆ నీటిని అందించడంలేదని పట్టణ ప్రజలు ఆందోళన చేయడం, కౌన్సిల్ సమావేశాల్లో సభ్యులు ప్రశిస్తూ వచ్చారు. దీంతో ఉండూరు రైల్వే గేటు వద్ద ఉన్న నాగార్జున ఫ్యాక్టరీలో మున్సిపల్ ప్రజలకు తాగునీటిలో వాటా కల్పిస్తూ 2000 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం జీఓ జారీ చేసింది. ఈ మేరకు చెరువు సమీపంలో ఫిల్టర్ బెడ్ ప్లాంటు నిర్మాణం చేసి పైపులైను ద్వారా మున్సిపాలిటీలో ఉన్న ట్యాంకులకు తాగునీటిని సరఫరా చేస్తున్నారు. వేసవిలో గోదావరి కాలువ మూసివేసిన సమయంలో తాగునీటి సమస్యను పరిష్కరించుకోవడానికి అవసరమైన సమయంలో ఏలేరు ప్రాజెక్టు నుంచి మంచినీటిని విడుదల చేయించుకొని ప్రజలకు తాగునీటిని సరఫరా చేస్తున్నారు.

ఆకు పచ్చ రంగుగా మారిన నాగార్జున చెరువు

ఫిల్టర్ బెడ్‌కు ఉపయోగించే నాగార్జున చెరువులో నీరు ఆకుపచ్చ రంగులోనికి మారిపోయింది. ఆ చెరువులో నీటిని నాగార్జున ఫ్యాక్టరీ యాజమాన్యం గత కొన్ని నెలలుగా ఉప యోగించడం లేదు. దీంతో ఆ చెరువులో నీటి కదలిక లేకపోవడంతో నాచు కట్టి ఆకుపచ్చ రంగులోనికి మారిపోయింది. మున్సిపల్ ఇంజినీరు సిబ్బంది కూడా చెరువులోనికి వచ్చే నీటిని బైపాస్ ద్వారా ఫిల్టర్ బెడ్‌లోనికి తరలించి ఫిల్టరు చేసి అందిస్తున్నారు. అయితే ఒక్కసారిగా బైపాస్ సరఫరా కూడా నిలిచిపోవడంతో మున్సిపల్ అధికారులు తలలు పట్టుకున్నారు. ఈ చెరువులో నీటి వాడకం చేసే హక్కు ఉన్న నాగార్జున ఎరువుల ఫ్యాక్టరీ యజమాన్యం ఇరిగేషన్ అధికారులకు నీటి పన్నుగా చెల్లించాల్సిన సుమారు రూ.90 లక్షలు చెల్లించే వరకు నీటి సరఫరా నిలిపివేస్తామని చెప్పి నీటి సరఫరాను నిలిపివేశారు. దాంతో మున్సిపాలిటీకి బైపాస్ పంట కాలువ ద్వారా వచ్చే నీరు నిలిచి పోవడంతో సమస్య ఏర్పడింది. ఈ మేరకు బుధవారం సాయంత్రం ట్రైనీ కలెక్టరు భావన, మున్సిపల్ కమిసనర్ ఎ శ్రీవిద్య, మున్సిపల్ డీఈ శౌధర్, ఎఈ రమేష్ ఫిల్టర్ బెడ్ వద్దకు వెళ్లి పరిశీలించారు. చెరువులో మూడు మీటర్ల వరకు నీరు ఉండవలసి ఉండగా ప్రస్తుతం ఒక మీటరు కంటే తక్కువగా ఉంది. దీనికి తోడు చెరువులో నీరు పూర్తిగా నాచుతో నిండిపోవడంతో ఆ నీటిని బయటకు పంపిన తరువాతే చెరువులోనికి నీరు నింపాలని పట్టణ ప్రజలకు కోరుతున్నారు.

పూడిక తీయడానికి మంచి అవకాశం



సుమారు 350 ఎకరాల విస్తర్ణంలో 45 ఏళ్ల క్రితం నాగార్జున చెరువును ఏర్పాటు చేశారు. పొలాలను చెరువుగా మార్చడం వలన దిగువ భాగంలో మట్టి ఉంది. దీనికి తోడు గోదావరి కాలువ నుంచి నీరు వచ్చే సమయంలో నీటితో పాటు కొంత మట్టి కొట్టు కొని రావడంతో చెరువులో పూడిక పెరిగిపోయింది. ప్రస్తుతం చెరువులో నీరు ఉప యోగించడానికి అవకాశం లేని కారణంగా ఆ నీటిని పూర్తిగా బయటకు పంపి చెరువులో పూడిక తొలగిస్తే చెరువులో నిల్వ చేసే నీటి మట్టం పెరుగుతుంది. ప్రస్తుతం చెరువులో మీటరున్నర వరకు పూడిక ఉంది.

– ఆవాల లక్ష్మీనారాయణ, కౌన్సిలర్, సామర్లకోట

ఇరిగేషన్ అధికారుల దృష్టికి



పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బంది లేకుండా ఉండేలా ఐదు తూముల వద్ద నుంచి బైపాస్ కాలువకు నీరు ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. గురువారం వచ్చి బైపాస్ కాలువను పరిశీలించడానికి అంగీకరించారు. అప్పటికి సమస్య పరిష్కారం కాక పోతే జిల్లా కలెక్టరు దృష్టికి సమస్యను తీసుకు వెళతాం. ప్రజలకు తాగునీటి ఇబ్బంది లేకుండా బోరు నీటిని విడుదల చేస్తాం.

– ఎ.శ్రీవిద్య, మున్సిపల్ కమిషనర్, సామర్లకోట

సెల్‌ఫోన్ దొంగను పట్టుకున్న ట్రాఫిక్ ఎస్సై



సెల్ ఫోన్ దొంగను పట్టుకున్న ట్రాఫిక్ ఎస్సై

సామర్లకోట: ట్రాఫిక్ పోలీసులు ఎన్ని హెచ్చరికలు చేస్తున్నా ప్రజలు అజాగ్రత్తగా ఉండడం వల్లే సెల్ ఫోన్ దొంగతనాలు జరుగుతున్నాయి. అవుట్ పోస్టు పోలీసు స్టేషన్ వద్ద మైక్ ఏర్పాటు చేసి దొంగలు ఉన్నారు జాగ్రత్త అంటూ 24 గంటలు ప్రచారం చేస్తున్నారు. ఈ మైక్ రైల్వే స్టేషన్, బస్సు కాంప్లెక్స్ వరకు వినిపిస్తుంది. అయినా ప్రజలు అజాగ్రత్తగా ఉంటున్నారు. బ్రాందీ షాపుల వద్ద తరచూ సెల్‌ఫోన్లు చోరీకి గురవడంతో ట్రాఫిక్ ఎస్సై అడపా గరగారావు అవుట్‌పోస్టు పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాపై దృష్టి సారించారు. అయితే ఆకువీడుకు చెందిన ప్రేమ్ కుమార్ సెల్‌ఫోన్ దొంగలించినట్టు గమనించి బస్సు కాంప్లెక్స్‌లో పట్టుకోవడానికి ప్రయత్నం చేయగా ఆ దొంగ రైల్వే స్టేషన్ వైపునకు పరుగుతీశాడు. దాంతో స్థానికుల సహాయంలో దొంగను పట్టుకొని విచారణ చేయగా మూడు సెల్ ఫోర్లు చోరీ చేసిన్నట్లు అంగీకరించాడని ఎస్సై తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నారు.

బీచ్‌ను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలి



బీచ్‌లో పర్యాటకంగా అభివృద్ధిపై అధికారులతో చర్చిస్తున్న జిల్లా కలెక్టర్ షణ్మోహన్

- కలెక్టర్ షణ్మోహన్
- అధికారులతో బీచ్‌ను సందర్శించిన కలెక్టర్

కాకినాడ రూరల్: పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేలా బీచ్‌ను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. మండలంలోని సూర్యారావుపేటలో బీచ్‌ను గురువారం ఉదయం రెవెన్యూ, పంచాయతీ, జిల్లా పరిషత్, కౌడా, పర్యాటక, ఇతర శాఖల ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఆయన సందర్శించారు. బీచ్‌లో క్లీనింగ్, భవిష్యత్‌లో చేపట్టబోయే నూతన ప్రాజెక్టుల ఏర్పాటు తదితర అంశాలపై అధికారులలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బీచ్‌కు వచ్చే సందర్శకులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బీచ్ పార్కును మరింత అభివృద్ధి చేసేందుకు చేపట్టబోయే నూతన ప్రాజెక్టుకు అనువైన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు. ఆర్డీఓ మల్లిబాబు, తహసీల్దార్ కుమారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభాంతులకు అండగా శాంతివర్ధన



సమావేశంలో మాట్లాడుతున్న శాంతివర్ధన మినిస్ట్రీస్ అధినేత వీరబాబు

పెద్దాపురం: విభిన్న ప్రతిభాంతులైన విద్యార్థులకు అండగా శాంతివర్ధన విద్యా సంస్థల సేవలను మరింత విస్తృతం చేయనున్నామని పులిమేరు శాంతివర్ధన విభిన్న ప్రతిభావంతుల పాఠశాల డైరెక్టర్ రాయవరపు వీరబాబు, సీఈఓ రఘువీర్ అన్నారు. మండలంలోని పులిమేరు ఎస్‌వీఎంఎస్ పాఠశాలలో గురువారం విభిన్న ప్రతిభావంతుల విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం పాఠశాల ప్రిన్సిపాల్ రాయవరపు సత్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ వీరబాబు, సీఈఓ రఘువీర్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభాంతులైన విద్యార్థులకు అందించాల్సిన ప్రతి సేవా కార్యక్రమంలో శాంతివర్ధన ముందుంటుందన్నారు. చాలా మంది విద్యార్థులు ఇదే పాఠశాలలో పురోగతి సాధించి ఇక్కడ నుంచి డిగ్రీ పట్టాతో ఉద్యోగం సాధించిన వారున్నారు. ప్రధానంగా విభిన్న ప్రతిభావంతుల తల్లిదండ్రులు ఇక్కడ నేర్పిన తర్ఫీదును సెలవుల సమయంలో ఇంటికి వచ్చినప్పుడు కొనసాగించాలన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ మా పిల్లలపై శాంతివర్ధన యాజమాన్యం, సిబ్బంది చూపిస్తున్న ఆదరణ, ఆప్యాయత ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఓ వేణు, బాబి, శివ, రాజేష్, శివ, అప్పలరాజు, శ్రీనివాస్, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కల్యాణ వైభోగమే..

- ఘనంగా ప్రారంభమైన కుంతీమాధవుని కల్యాణోత్సవాలు



కుంతీమాధవ స్వామివారికి ప్రత్యేక అర్చన చేస్తున్న అర్చకులు

పిఠాపురం: దేశంలోనే పేర్గాంచిన పంచమాధవ క్షేత్రాల్లో ఒకటైన పిఠాపురంలో ఉన్న కుంతీ మాధవ స్వామి వారి కల్యాణోత్సవాలు గురువారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 13వ తేదీ వరకు కల్యాణోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. కల్యాణోత్సవాల్లో భాగంగా తొలి రోజు గురువారం కల్యాణోత్సవాల ప్రారంభంగా ఆలయంలో ధ్వజారోహణం నిర్వహించి, పిఠాపురం మహా రాజా రాజారావు వేంకట కుమార మహీపతి సూర్యారావు బహద్దూర్ వారి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సాయంత్రం శ్రీచక్ర పెరుమాళ్ల గ్రామోత్సవం నిర్వహించగా పలువురు భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి కల్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆలయ ఈఓ ఎన్.శ్రీరాములు తెలిపారు.

బషీర్ బీబీ ఉరుసు ఉత్సవాలు నేడు ప్రారంభం



విద్యుత్ దీపాలతో అలంకరించిన దర్గా

కొత్తపల్లి: పొన్నాడలో ఉన్న బషీర్‌బీబీ ఔలియా(బంగారుపాపమ్మ) 70వ ఉరుసు ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఉత్సవాలకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మూడు రోజల పాటు జరిగే ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పిఠాపురం సీఐ జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో 150 సిబ్బందితో బందోబస్తు నిర్వహించనున్నారు. దర్గాను విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు.

ఫైనల్స్‌కు ఐటా అండర్-16 టెన్నిస్ పోటీలు



డీఎస్ఏలో అండర్-16 టెన్నిస్ పోటీల్లో పోటీ పడుతున్న క్రీడాకారుడు

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): ఏపీ లాన్ టెన్నిస్ సహకారంతో జిల్లా లాన్ టెన్నిస్ సంఘం ఆధ్వర్యంలో కాకినాడ డీఎస్ఏ టెన్నిస్ కోర్టులలో జరుగుతున్న అండర్-16 ఆల్‌ఇండియా ర్యాంకింగ్ టెన్నిస్ పోటీలు గురువారం ఫైనల్స్ దశకు చేరుకున్నాయి. సెమీ ఫైనల్స్‌లో బాలుర సింగిల్స్‌లో భువన్ (ఏపీ)పై ధ్రువ్(తమిళనాడు) 6-0,6-1, తనిష్ (తెలంగాణ)పై విన్సెంట్ (ఏపీ) 6-2, 6-3 స్కోర్‌తో విజయం సాధించి ఫైనల్స్‌కు చేరుకున్నారు. భువన్ (తెలంగాణ)పై భువన్ (ఏపీ) 7-5, 6-1 స్కోర్‌తో దాతో గెలుపొందారు. బాలికల విభాగంలో జోషిత (ఏపీ)పై గౌరిశ్రీ (తెలంగాణ) 6-4, 5-7, 6-4 స్కోర్ తేడాతో, నవర్షిక (తెలంగాణ)పై జోహ (తెలంగాణ) 6-3, 6-4 స్కోర్‌తో విజయం సాధించి ఫైనల్స్‌కు అర్హత సాధించారు. గురువారం నిర్వహించిన మ్యాచ్‌లను డీఎస్‌డీఓ శ్రీనివాస్ కుమార్, డాక్టర్ శేషగిరి, టిక్కు తిలకించగా, ఏపీ లాన్ టెన్నిస్ సంఘ కార్యదర్శి పీవీ రామ్ కుమార్, టోర్నీ చీఫ్‌రిఫరీ శివకుమార్ పర్యవేక్షించారు.

ఫోరెన్సిక్ హెచ్‌వోడీకి జీవన సాఫల్య పురస్కారం

కాకినాడ క్రైం: కాకినాడ రంగరాయ వైద్య కళాశాల ఫోరెన్సిక్ హెచ్‌వోడీ డాక్టర్ పోతుల ఉమామహేశ్వరరావును జీవన సాఫల్య పురస్కారం వరించింది. తమిళనాడు రాజధాని చెన్నైలో జరిగిన 46వ వార్షిక జాతీయ సదస్సులో తెలంగాణ రాష్ట్ర మాజీ గవర్నర్ తమిళిసై చేతుల మీదిగా డాక్టర్ ఉమామహేశ్వరరావు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. జనవరి 30 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు ఇండియన్ అకాడమీ ఆఫ్ ఫోరెన్సిక్ మెడిసిన్ ఆధ్వర్యంలో. ఫోరెన్సిక్ మెడికోన్-2025 పేరుతో జరిగిన ఈ సదస్సులో ఫోరెన్సిక్ విభాగానికి విశేష సేవలందించిన విభాగాధిపతులను పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ విభాగంలో రాష్ట్రం నుంచి డాక్టర్ ఉమామహేశ్వరరావు ఎంపిక కావడం విశేషం. ఆర్ఎంసీ ఫోరెన్సిక్ డిపార్ట్‌మెంట్ తరఫున అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఫణికిరణ్ బృందం ఉమామహేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపింది.



చూపరులను ఆకట్టుకుంటున్న అంజీర మొక్క



రమణారావు ఇంటి ముందు ఆకర్షణీయంగా పూల కుండీలు



కోయడానికి సిద్ధంగా ఉన్న దేశ వాళి చిక్కుడు



స్టార్ ఫ్రూట్ మొక్క

ఆహ్లాదం.. ఆరోగ్యం..

- మిద్దె వంటలపై ఆసక్తి చూపుతున్న నగర వాసులు
- డాబాలపై ఆకర్షణీయంగా మొక్కల పెంపకం
- ఆకట్టుకుంటున్న పూలు, పండ్లు, కూరగాయలు, ఔషధ మొక్కలు



కొవ్వాడలో తన్వీర్ జహ ఇంటి మిద్దె నిర్వహిస్తున్న టెర్రస్ గార్డెన్

నాగమల్లితోట జంక్షన్(కాకినాడ సిటీ): కాస్తో కూస్తో వ్యవసాయంపై అవగాహన ఉన్నవారు మాత్రమే పట్టణ ప్రాంతాల్లో మేడలపై పలు రకాల మొక్కలు పెంచడం వంటివి చేసేవారు. ఆ తర్వాత రకరకాల కాయగూరలు, ఆకుకూరలు వంటివి పెంచుకునేవారు. కానీ ఇప్పుడు మిద్దె పంటలపై పలువురు ఆసక్తి కనబరుస్తున్నారు. ఇందుకు వేలకు వేల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. దీంతో ఆరోగ్యంతో పాటు ఆహ్లాదం లభిస్తుందని చెబుతున్నారు. కాకినాడ నగర వాసులు మిద్దెసాగుపై మొగ్గు చూపుతున్నారు. పర్యావరణంతోపాటు ఆరోగ్యంపై శ్రద్ధ పెరగడంతో మొక్కల సంరక్షణ వైపు మళ్లుతున్నారు. దీని కోసం ఇంటి ఆవరణను సాగు క్షేత్రంగా మార్చుస్తున్నారు. పచ్చదనం పెంచే మొక్కలతో పాటు పండ్లు, కూరగాయలు, పూల మొక్కలు పెంచుతున్నారు. ఇళ్లను నందన వనాలుగా మార్చుతున్నారు. పూలసాయం చూసి సంబరపడుతున్నారు. కాకినాడ నగరంలో రామారావుపేట, గాంధీనగర్, మధురానగర్, ఇంద్రపాలెం, కొవ్వాడ, రేచర్లపేట, సాంబమూర్తి నగర్, శ్రీనగర్, గైగోలుపాటు, అచ్చుతాపురం, ట్రజరీ కాలనీ, సురేష్ నగర్ తదితర ప్రాంతాల్లో పలువురు రిటైర్ట్ ఉద్యోగులు, గృహిణులు, ఉద్యోగులు మిద్దె పంటలను పండిస్తున్నారు.

ఆకర్షణీయంగా ఫ్రేమ్‌లు

మొక్కలు పెంచడానికి ఫ్రేమ్‌లు ఆకర్షణీయంగా తయారు చేసి వాటిలో కుండీలు ఏర్పాటు చేసి మొక్కలు పెంచుతున్నారు. ఇవి చూపరులను ఆకట్టుకుంటున్నాయి.


ప్రవృత్తిగా మొక్కల పెంపకం



మాది కొవ్వాడ గ్రామం. ప్రైవేట్ టీచర్‌గా ఉద్యోగం చేస్తున్నాను. క్రోటన్స్, పూల మొక్కలు, కూరగాయల మొక్కలు పెంచడం నాకు అలవాటు. రాను రాను వాటిని అందంగా తర్చిదిద్దే ఏర్పాటు చేశా. ఇందు కోసం వేల రూపాయలు ఖర్చు చేశా. మొక్కలు అందంగా పెరుగుతుంటే ఆ ఖర్చు తెలియలేదని, హ్యాంగింగ్ క్రోటన్స్, కోకోప్లమ్, మిష్‌వాష్, దాల్చిన చెక్క, డ్రాగన్, అంజీర, కాకర, నేరేడు వంటి అరుదైన మొక్కలు కూడా పెంచుతున్నా.

– తన్వీర్ జహ, కొవ్వాడ, కాకినాడ

మిద్దె పంటల సంతృప్తి



మాది నెల్లూరు జిల్లా. కాకినాడ రేచర్లపేటలో నివాసముంటున్నాం. చిన్న తనం నుంచి వ్యవసాయం అంటే ఇష్టం. చిన్నతనంలో నాన్నతో పొలానికి వెళ్లేవాడిని. మొక్కలపై ఉన్న అభిరుచితో మిద్దె పంటల సాగుచేస్తున్నాను. నిత్యం బిజీగా ఉన్నా దీన్నే వ్యాపకంగా మార్చుకున్నాను. మిత్రులు అందించిన మొక్కలు సేంద్రియ ఎరువులతో సంరక్షిస్తున్నాను. అందుకే ఇవి బాగా ఏపుగా పెరుగుతున్నాయి. మామిడి, తైవాన్ జామ, కేజీ జామ వంటి మొక్కలు ఫలాలు ఇస్తున్నాయి. ఇది ఎంతో సంతోషాన్ని ఇస్తోంది.

– రమణారావు, రేచర్లపేట, కాకినాడ

కలెక్టర్‌ను కలిసిన ఇసుజు మోటార్స్ ఎండీ



కలెక్టర్ షణ్మోహన్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన రాజేష్ మిట్టల్, బృందం సభ్యులు

కాకినాడ సిటీ: ఇసుజు మోటార్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ మిట్టల్, వారి టీమ్ సభ్యులు గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ షణ్మోహన్ సగిలిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పరస్పరం మాట్లాడుకున్నారు. ముందుగా రాజేష్ మిట్టల్ గ్రూప్ సభ్యులు గవర్నమెంట్ ఐటీఐ, వివిధ కళాశాలలను సందర్శించారు. ఇసుజు మోటార్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తరఫున ఆటోమేటివ్ టెక్నాలజీకి సంబంధించిన ఇంజన్ కట్ సెక్షన్‌ను విద్యార్థులకు సాంకేతిక అవగాహన కల్పించి మెరుగైన ఉపాధి అవకాశాలు సంపాదించుకోవాలని ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కె.లచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా : తెగిన మహిళ చెవి

కాకినాడ క్రైం: కాకినాడలో గురువారం రాత్రి ఓ ఆటో బోల్తా పడిమహిళ చెవి తెగిపోయింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు, కాకినాడ మెయిన్ రోడ్ నుంచి గురువారం రాత్రి ఓ ఆటో ముగ్గురు ప్రయాణికులతో బయలుదేరి జే రామారావు పేటకు వచ్చింది ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంగా ఉండడంతో బ్లూ కాన్వెంట్ సమీపంలో బోల్తా పడింది. ఈ ఘటనలో జగన్నాథపురానికి చెందిన 50 ఏళ్ల చింతా పార్వతి కుడి చెవి తెగి వేరుగా పడింది. బాధితురాలు పార్వతిని, ఘటనలో స్వల్ప గాయాలైన మరో ఇద్దరిని స్థానికులు కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. ఘటనపై కాకినాడ వన్ టౌన్ పోలీసులు గురువారం రాత్రి కేసు నమోదు చేశారు.